# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ప్రభు దాస్

**నార్సింగి, అక్టోబర్ 08 (సిరి న్యూస్) :** మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఆరు వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం అధికారులు ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నార్సింగి, నర్సంపల్లి, పెద్ద తండా, జప్తి శివునూర్, శంఖాపూర్, శేరిపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇన్చార్జి తహశీల్దార్ ప్రభు దాస్, ఎంపీడీఓ ఆనంద్, ఏ.పీ.ఎం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్ ను ఏర్పాటు చేస్తున్నామని, వడ్లను ప్యాడి క్లీనర్ లో పొల్లు తీసిన అనంతరం మాత్రమే కాంటా చేస్తామని స్పష్టం చేశారు. వడ్లను 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం వేయాలని అంతకు మించి తూకం వేస్తే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల విక్రయానికి వచ్చే రైతులకు అన్ని వసతులు సమకూర్చుతామని అన్నారు. సన్న రకం వరి కి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, అందరు రైతులు సన్న రకం వరి పండించి బోనస్ ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్, ఆర్.ఐ శ్రీధర్, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, నార్సింగి జీ.పీ.ఓ నాగరాజు, సీ.సీ శోభ, వీ.ఓ లక్ష్మీ నరసమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ నుండి పరిశ్రమలకు వెళ్లే రోడ్డు నిర్మించాలి

- మైనంపల్లికి గ్రామస్తుల వినతి




**మనోహరాబాద్, అక్టోబర్ 8. సిరి న్యూస్) :** కాళ్లకల్ గ్రామం నుండి ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, గ్రామాలకు, అలాగే ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కాళ్లకల్ లలో ఉన్న పరిశ్రమల కు పోవు రోడ్డు గుంతల మయంగా మారింది. బుధవారం మైనంపల్లి హనుమంతరావు మనోహరాబాద్ కు వచ్చిన సందర్భంగా కలకల్ మాజీ వార్డు సభ్యుడు వీరబోయిన నరేష్ ముదిరాజ్, మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు మమ్మద్ గులాం ఆధ్వర్యంలో నాయకులు రంగాచారి, నాగరాజు గౌడ్, రామస్వామి, ఎరుకలి నరసింహ తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు మైనంపల్లినీ కలిసి వినతిపత్రం అందజేశారు. కాలకల్ గ్రామ ఊర చెరువు నుండి పరిశ్రమలకు పోవు ముప్పిరెడ్డిపల్లి నాలుగు రోడ్ల చౌరస్తా వరకు ఉన్న రోడ్డు మొత్తం ధ్వంసం కావడంతో వర్షం కారణంగా బుర్దమయంగా మారింది. డ్రైనేజీ లేనందున మురుగు నీరు అంతా రోడ్డుపై రావడంతో దుర్వాసన వ్యాపిస్తుంది. వీధిలైట్లు లేక చీకటి మయంగా మారింది. దీంతో ప్రజలతో పాటు పరిశ్రమలకు పోయే కార్మికులు, ఆటోలు, పలు వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో మహిళా కార్మికులు ఈ రోడ్డు వెంట రావడం కి భయభ్రాంతులకు గురవు తున్నారు. తక్షణమే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలని మైనంపల్లికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మైనంపల్లి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి ఫోన్ ద్వారా సమస్య వివరించారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డీపీఓ కు మైనంపల్లి ఆదేశించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలి



**మనోహరాబాద్, అక్టోబర్ 8. సిరి న్యూస్) :** మనోహరాబాద్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం మైనంపల్లి హను మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లు తాజా మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మైపాల్ రెడ్డి నివాసానికి వచ్చారు. అదే సమయంలో ఆయన నివాసంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో మైనంపల్లి మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులను కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని రికార్డు సృష్టించాలని ఆయన సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజలకు వివరించాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో బీసీ రిజర్వేషన్ కళా సహకారం అవుతుందని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల వల్ల బీసీలకు న్యాయం జరుగు తుందని, బీసీలు అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# సొంత నిధులతో రెండు కొత్త బోరు మోటర్లు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా



**శివంపేట్ అక్టోబర్ 8 (సిరి న్యూస్) :** మిషన్ భగీరథ పైప్ లైన్ కెనాల్ లో (కాలువ) పగిలిపోయి గత కొన్ని రోజులుగా శివంపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు నిలిచిపోయినాయి. పైపులైన్ కాలువలో ఉన్నందున వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మరమ్మతులకు సాధ్యం కావడం లేదు. శివంపేట గ్రామపంచాయతీలో గత పాలకుల నిర్లక్ష్యం మూలాన ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవలసిన బోరు మోటర్లు పైపులైన్లు లేనందున శివంపేట మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పులిమామిడి నవీన్ గుప్తా గారు తన సొంత నిధులతో సుమారు (80000=00) ఎనబై వేల రూపాయలు వెచ్చించి బురద బాటలో గల బోరుకు (7.5) నూతన మోటారు, పది స్టేజీల నూతన పంపు, నూతన స్టార్టర్, నూతన కేబుల్ వైర్ సమకూర్చినారు. మరియు ఎస్సీ కాలనీలో గల బోరులో మోటారు , పంపు, కేబుల్ వైరు, స్టార్టర్ పూర్తిగా చెడిపోయినాయి. ఎస్సీ కాలనీలో కూడా నూతన (1.5) మోటార్ సెట్, నూతన కేబుల్ వైరు , స్టార్టర్ సమకూర్చినారు . నవీన్ గుప్తా గారి ఆదేశానుసారం రెండు మోటార్ పంపు సెట్లను పిఎన్జి యువసేన సభ్యులు దగ్గరుండి బిగింప చేసినారు. శివంపేట గ్రామ ప్రజల నీటి సమస్యను తెలుసుకొని తన సొంత నిధులతో నూతన మోటర్లు సమకూర్చి, ఇబ్బంది తీర్చిన నవీన్ గుప్తా గారికి శివంపేట గ్రామ ప్రజలు మరియు ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీవాసులు, మరియు పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులకై పోరాడుతా..!

- రామాయంపేట నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవం
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మద్దెల సత్యం



**మెదక్ అక్టోబర్ 08 (సిరిన్యూస్) :** సమాజానికి, జర్నలి స్ట్ లకు ఉపయోగ పడేలా తన పనితీ రు ఉంటుందని రామా యంపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు మద్దెల సత్యం పేర్కొన్నారు.బుధవారం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా మద్దెల సత్యం మాట్లా డుతూ చిన్నా,పెద్ద తేడా లేకుండా అన్ని న్యూస్ పత్రికలు సమానమే అన్నారు. భవిష్యత్తులో అందరినీ ఏకతాటిపై తెచ్చి విభేదాలు లేకుండా పనిచేస్తా నన్నారు.క్లబ్ ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం, కోశాధికారిగా కట్ట ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా బొంతల సత్యం, సహాయ కార్యదర్శులుగా రామా రపు యాదగిరి,కుస్తీ నారాయణ, ముఖ్య సలహాదారులుగా పాతూరి రమేష్ గౌడ్, ఉడెం దేవరాజు, మర్కు నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులకు అన్ని విధాలుగా తన వంతు ఎల్లప్పుడు సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా తన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని తెలిపారు.

